APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 142 | అక్టోబర్ 10 శనివారం 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తాం: అచ్చెన్నాయుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24.15 శాతానికి తగ్గిన విషయాన్ని ఆ వర్గాల ప్రజలు మరిచిపోలేదని అచ్చెన్నాయుడు విమర్శించారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని వైసీపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించడం, వారి హక్కులను కాపాడటం, సామాజికంగా మరింత ముందుకు తీసుకెళ్లడం తమ పార్టీ లక్ష్యమని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీల భాగస్వామ్యాన్ని పెంచేందుకు అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల ప్రక్రియ వరకు తగిన ప్రాధాన్యం కల్పించే దిశగా కృషి చేస్తామని చెప్పారు. బీసీల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా, వారికి రాజకీయ సాధికారత కల్పించేలా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## ‘ఢిల్లీని స్తంభింపజేయడం సమంజసమేనా?’.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీలో శనివారం కాక్రోచ్ జనతా పార్టీ నిరసన చేపట్టనున్న తరుణంలో అధికారులు ఆంక్షలు విధించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనకు హాజరయ్యే వారిని నియంత్రించేందుకు నగరాన్నంతా స్తంభింపజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. పౌరుల ప్రాథమిక హక్కులు, నిరసనకారుల హక్కుల మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరాన్ని న్యాయస్థానం నొక్కిచెప్పింది. ఈ మేరకు శుక్రవారంనాడు సుప్రీంకోర్టులో సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది, ఎంపీ కపిల్ సిబల్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఢిల్లీలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. న్యాయస్థానం దీనిపై జోక్యం చేసుకోవాలని కోరారు. ఇది శాంతియుత నిరసన అని, ప్రజలు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పుకొచ్చారు. మరో సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ మాట్లాడుతూ.. అసమర్థత కారణంగా నగరం మొత్తాన్నీ బంద్ చేయలేరని వ్యాఖ్యానించారు. కాగా.. సీజేపీ నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్లను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. రాజధానికి వచ్చే పలు రైళ్లను రద్దు చేయడం సహా నిరసనకు అనుమతినిచ్చేందుకు నిరాకరించారు. అయితే నిరసనకు సంబంధించి పోలీసుల సూచనలు, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని సెక్షన్ 163 అమలుపై నోటీసులు, రైళ్ల రద్దు, యాప్ ఆధారిత ట్యాక్సీలపై ఆంక్షలకు సంబంధించిన మీడియా కథనాలతో కూడిన 16 పేజీల పత్రాన్ని న్యాయస్థానానికి సమర్పించారు పిటిషనర్లు. మతపరమైన ప్రార్థనా స్థలాలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లను పోలీసులు సంప్రదించడం, హోటళ్లు, హాస్టళ్లలో తనిఖీలు చేపట్టడం వంటి అంశాలనూ ప్రస్తావించారు.

# గుండె కాయ లాంటి రెండు కార్పోరేషన్లు

# కూటమి లెక్క తేలాల్సిందే !

ఏపీలో పదిహేడు కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే అందులో రెండంటే రెండు అందరికీ ఆకర్షిస్తున్నాయి. అందులో ఒకటి ఏపీలోనే పెద్దది అయిన విశాఖపట్నం అయితే రెండవది విజయవాడ కార్పొరేషన్. రాజకీయ రాజధానిగా విజయవాడకు పేరు. పైగా అమరావతి రాజధాని పక్కనే ఉంది. దాంతో విజయవాడ కార్పొరేషన్ తమకు దక్కాలని ప్రతీ రాజకీయ పార్టీకి ఉంటుంది. అలాగే ఉత్తరాంధ్రకు గేట్ వే ఏపీలో ప్రస్తుతం అభివృద్ధికి చిరునామాగా ఉన్న విశాఖ మీద కూడా కచ్చితంగా ఫోకస్ ఉంటుంది. దాంతో ఈ రెండు కార్పోరేషన్ల లెక్క కూటమి పార్టీల్లో తేలాల్సి ఉంది. అదే కనుక జరిగితే మిగిలిన సర్దుబాట్లు ఈజీగానే సెట్ అవుతాయని అంటున్నారు. ఢిల్లీలో హైటెన్షన్.. రంగంలోకి 23 వేల మంది పోలీసులు విజయవాడ కోసం : తమకు విశాఖ అయినా విజయవాడ అయినా కార్పొరేషన్ ఇవ్వాలని జనసేన కోరుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. విశాఖ ఎటూ టీడీపీ పోటీకి సిద్ధంగా ఉంది కాబట్టి విజయవాడ తమకు కేటాయించాలని జనసేన పట్టు పడుతోందని భోగట్టా. అలా అయితే కూటమిలో మిత్ర పార్టీలకు సమ న్యాయం దక్కినట్లుగా ఉంటుందని అంటున్నారు. పైగా సామాజిక సమీకరణలు కూడా తమకు అనుకూలిస్తాయని జనసేన విజయవాడ విషయంలో ఆశలు పెట్టుకుందని అంటున్నారు. విజయవాడతో పాటు ఏలూరు, ఒంగోలు, కాకినాడ, మచిలీపట్నం కార్పోరేషన్ల మీద జనసేన చూపు ఉందని చెబుతున్నారు. ఇక ఉత్తరాంధ్రాలో విజయనగరం కోరుతున్నట్లుగా చెబుతున్నారు. అయితే విజయవాడ తీరు వేరు. టీడీపీకి అది అస్తిత్వం గా అభివర్ణిస్తారు. ఏపీలో 2019 ఎన్నికల్లో అంతటా ఎంపీలు ఓటమి పాలు అయితే విజయవాడలో గెలిచారు అంటే టీడీపీకి ఉన్న ట్రెడిషనల్ స్ట్రెంగ్త్ అని చెబుతారు. పైగా సంప్రదాయ ఓటింగ్ కూడా టీడీపీకి ఉంది. సెంటిమెంట్ ప్రాంతంగా అలాగే టీడీపీ పరంగా చూసినా సామాజిక పరమైన అనుకూలతలు అభిమనాలు విజయవాడ చుట్టూ అల్లుకుని ఉన్నాయని అంటున్నారు. అందువల్ల జనసేనకు విజయవాడ కార్పోరేషన్ ని అప్పగిస్తారా అంటే ఆలోచించాల్సిందే అని అంటున్నారు. ఒక ఒంగోలు విషయంలో అయితే అక్కడ టీడీపీ నేతలు పట్టు మీద ఉన్నారు. దాంతో కాకినాడ, ఏలూరు, మచిలీపట్నం లకు అభ్యంతరం లేకపోవచ్చు అని అంటున్నారు. ‘గ్రోక్’తో మస్క్ ను ‘గోకడం’ అంటే ఇదే.. సీట్ల సర్దుబాటే పీట ముడిగా మారుతాయా అన్న చర్చ కూడా వస్తోంది. జనసేన అయితే ఏపీలో తాము స్థానిక సంస్థల ఎన్నికల రూపేణా బలపడాలని చూస్తున్నాయి. జనసేన లెక్కలు చూస్తే ఉత్తరాంధ్రాలో ఉభయ గోదావరి జిల్లాలలో బలం ఉంది. కోస్తాలో కూడా ధీటుగా నిలవాలి అంటే విజయవాడ కేంద్రంగా సరికొత్త రాజకీయ బలాన్ని సంతరించుకోవాలని



చూస్తున్నట్లుగా చెబుతున్నారు. అందుకే విజయవాడ మీద ఫోకస్ పెట్టారని అంటున్నారు. నిజానికి విశాఖ మేయర్ సీటునే తీసుకోవాలని జనసేనకు ఉన్నా అక్కడ మరో మిత్ర పక్షం బీజేపీ కూడా కోరుతొంది. దాంతో టీడీపీ వర్సెస్ బీజేపీగా అక్కడ ఉంది. దాంతో జనసేన విజయవాడని తీసుకోవాలని అన్ని రకాల సమీకరణలను దృష్టిలో ఉంచుకుని భావిస్తోంది అని అంటున్నారు. విజయవాడ కనుక జనసేనకు దక్కితే మాత్రం రాజకీయంగా గుండే కాయ లాంటి ప్రాంతంలో గాజు గ్లాస్ కి పట్టు చిక్కినట్లే అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## బీజేపీని భయపెడుతున్న సీజేసీ

### ఢిల్లీలో హైటెన్షన్..



ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని విపక్షాలు చేస్తున్న ఆందోళనతో దేశ రాజధాని ఢిల్లీ అట్టుడికిపోతోంది. ఈ నెల 6వ తేదీ నుంచి నిరసనలు తీవ్రం కావడంతో ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. మరోవైపు విపక్షాలకు తోడుగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కూడా నిరసనలకు సిద్ధమవడంతో రాజధాని నగరంలో హైటెన్షన్ నెలకొందని చెబుతున్నారు. సీజేపీ ప్రదర్శనలకు అనుమతి లేదని ప్రభుత్వం తేల్చిచెప్పగా, ఎట్టిపరిస్థితుల్లోనూ జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు నిర్వహిస్తామని సీజేపీ నేతలు అల్టిమేటం జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కిపోయిందని అంటున్నారు. మైక్రోసాఫ్ట్ ఘాటు కౌంటర్ కేంద్రం హైఅలర్ట్ సీజేపీ నిరసనలను అడ్డుకునే లక్ష్యంతో ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. రాజధానికి 23 వేల మంది భద్రతా బలగాలను తరలించింది. ఢిల్లీకి వచ్చే అన్ని మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసింది. మరోవైపు నగరంలోని 53 మెట్రో స్టేషన్లలో ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లను శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి 9 గంటల వరకు మూసివేయాలని పోలీసులు కోరారు. ఈ నేపథ్యంలో సీజేపీ ఆందోళనలపై ప్రభుత్వం టెన్షన్ పడుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే సీజేపీ దెబ్బకు కేంద్ర మంత్రి వర్గం నుంచి సీనియర్ నేత ధర్మేంద్ర ప్రధాన్ ను ప్రభుత్వం తప్పించాల్సివచ్చింది. ఇప్పుడు సీజేపీ కార్యకర్తలు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ను టార్గెట్ చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయిందని అంటున్నారు. సీజేపీ హెచ్చరికలతో కేంద్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అప్రమత్తమయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా దేశ రాజధాని వ్యాప్తంగా దాదాపు 23 వేల మంది భద్రతా బలగాలను రంగంలోకి దించాయి. సున్నిత ప్రాంతాలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్న భద్రతా సిబ్బంది, ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. ఆందోళనకారులు పెద్ద ఎత్తున తరలిరాకుండా రవాణా వ్యవస్థపై కూడా కఠిన ఆంక్షలు విధించారు. ఇందులో భాగంగా ఢిల్లీ, నిజాముద్దీన్ స్టేషన్ల వైపు వచ్చే పలు మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను తాత్కాలికంగా రద్దు చేశారు. అలాగే భద్రతా అధికారుల ఆదేశాల మేరకు మొత్తం 57 మెట్రో స్టేషన్లలో ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లను రాత్రి 9:00 గంటల నుంచి మరుసటి రోజు రాత్రి 9:00 గంటల వరకు పూర్తిగా మూసివేయాలని నిర్ణయించారు. ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై వ్యక్తమవుతున్న వ్యతిరేకతతో పాటు, సీఈసీ జ్ఞానేష్ కుమార్ తక్షణమే వైదొలగాలంటూ కాంగ్రెస్, ఇండియా కూటమి నాయకులు గత కొన్ని రోజులుగా వరుస ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ నిరసనల సమయంలో చోటుచేసుకున్న అరెస్టులు, ఉద్రిక్తతల నడుమ తాజాగా సీజేపీ కూడా ఆందోళనకు దిగుతుండటంతో ఢిల్లీలో తీవ్ర భయాందోళనలు, హైటెన్షన్ వాతావరణం కొనసాగుతోంది.

# స్థానిక ఎన్నికలపై జగన్‌ది రెండు నాలుకల ధోరణి.. సీఎం ధ్వజం




ప్రకాశం జిల్లా : స్థానిక సంస్థల ఎన్నికలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలపై వైసీపీది రెండు నాలుకల ధోరణి అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని కొండపి నియోజకవర్గం నర్సింగోలులో పర్యటించిన ముఖ్యమంత్రి.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మీ భూమి-మీ హక్కు సభలో పాల్గొని, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం సీఎం ప్రసంగించారు. స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ నేతలు ఓడిపోతే... వచ్చే నాలుగు ఓట్లు కూడా తమకురావని భయపడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతే తమ పార్టీ నేతలు ఇళ్లల్లో పడుకుంటారని జగన్ భయపడుతున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 24శాతం రిజర్వేషన్లు పెట్టారని.. తాను దాన్ని 34 శాతానికి పెంచానని ప్రస్తావించారు. తాను 34శాతం రిజర్వేషన్లు పెంచితే జగన్ హయాంలో దాన్ని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. ఇక్కడ ఉంది 2014 సీబీఎన్ కాదని... 1995 సీబీఎన్ అని ఉద్ఘాటించారు. వైసీపీ హయాంలో 16,800 మంది స్థానిక సంస్థల్లో నాయకత్వాన్ని కోల్పోయారని దుయ్యబట్టారు. చట్టప్రకారం తాము బీసీలకు మళ్లీ రిజర్వేషన్లు పెంచితే గొడ్డలి పార్టీకి ఎందుకు ఇష్టం లేదని ప్రశ్నించారు. కోర్టుకెళ్లి బీసీ రిజర్వేషన్లకు జగన్ అండ్ కో అడ్డం పడ్డారని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. 50 శాతానికంటే రిజర్వేషన్లు మించకూడదని సుప్రీంకోర్టు కొట్టేసే పరిస్థితి వచ్చిందని అన్నారు. వెనకబడిన వర్గాలంటే వైసీపీకి గిట్టదని మండిపడ్డారు. వారి రుణం తీర్చుకోవాలని తనకు తపన ఉందని చెప్పుకొచ్చారు. బీసీలకు 34శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్లను పార్టీ పరంగా ఇచ్చి గెలిపించుకుంటామని.. అది తన బాధ్యత అని ఉద్ఘాటించారు. వైసీపీ నేతలు ఒకపక్క ‘సర్’ ప్రక్రియ వద్దంటున్నారని.. కానీ మరోపక్క ‘సర్’ పూర్తి అయ్యేవరకు ఎన్నికలు వద్దని కోర్టుకు వెళ్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి వెనకబడిన వర్గాలు వెన్నెముక అని చెప్పుకొచ్చారు. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ బుల్లెట్ స్పీడ్‌తో నడుస్తోందని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల్లో ట్రిబుల్ ఇంజిన్ వేగంతో ముందకెళ్తామని సీఎం తెలిపారు. ఏపీ అభివృద్ధిలో రాబోయే రోజుల్లో డ్రోన్ల భాగస్వామ్యం ఉంటుందని.. యుద్ధానికి కావాల్సిన డ్రోన్లు కూడా ఇక్కడే తయారవుతాయని వివరించారు. ఇరాన్‌లో యుద్ధం మనుషులు చేయలేదని.. డ్రోన్లతో చేశారని ప్రస్తావించారు. డ్రోన్ టెక్నాలజీకి ఏపీనే చిరునామాగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని వ్యాఖ్యానించారు. గోదావరి, కావేరి నదులు అనుసంధానం చేస్తే నాలుగు రాష్ట్రాలు, ఐదు జీవనాధులు అనుసంధానం అవుతాయని తెలిపారు. రామాయపట్నంలో రూ.1.50,000 కోట్లతో బీపీసీఎల్ పరిశ్రమ నిర్మిస్తామని వెల్లడించారు. గోవా కంటే మించిన ప్రదేశం మన సూర్యలంక అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కొరుకుడు పడని గోదావరి...



ఏపీలో వైసీపీకి రాజకీయంగా కొరుకుడు పడని రీజియన్ గా గోదావరి జిల్లాలు ఉన్నాయని అంటున్నారు. ఉభయ గోదావరి జిల్లాలలో వైసీపీకి మొదటి నుంచి బలం తక్కువగానే ఉంది. 2014 ఎన్నికల్లో మొత్తం 34 సీట్లకు గానూ తొమ్మిదింటిని మాత్రమే గెలుచుకుంది. 2019లో అయితే వైసీపీ ప్రభంజనం బలంగా వీచింది. టీడీపీ జనసేన విడిగా పోటీ చేశాయి. దాంతో అన్ని రాజకీయ సమీకరణలు కలసి వచ్చి వైసీపీ విజయఢంకా మోగించింది. కానీ 2024 నాటికి సీన్ రివర్స్ అయింది. వైసీపీని ఓడించేందుకు టీడీపీ జనసేన బీజేపీ కలసి బలమైన కూటమిగా ఏర్పడ్డారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఎక్కడా చీలిపోలేదు, దాంతో పాటుగా జనసేనకు గోదావరి జిల్లాలు కీలక రాజకీయ స్థావరంగా మారాయి. టీడీపీకి సైతం ఈ జిల్లాలలో పట్టు గట్టిగానే ఉంది. దాంతో వైసీపీ సింగిల్ సీటుని కూడా గెలుచుకోలేక చతికిలపడింది. ఢిల్లీలో హైటెన్షన్.. రంగంలోకి 23 వేల మంది పోలీసులు కీలక నేతలు దూరం : ఇక ఎన్నికల తరువాత వరసబెట్టి కీలక నేతలు అంతా వైసీపీకి దూరం అయ్యారు. ఇటీవల దివంగతులు అయిన ఆళ్ళ నాని పార్టీకి మొట్ట మొదట్లోనే రాజీనామా చేశారు. ఆయన బాటలోనే భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తప్పుకున్నారు. అలాగే అనేక నియోజకవర్గాలలో సరైన నేతలు పార్టీకి లేకుండా పోయారు. ఉన్న వారు సైలెంట్ గా కాలం గడుపుతున్నారు. ఇక గోదావరి జిల్లాలలో పెద్ద దిక్కుగా పార్టీకి ఉన్న ముద్రగడ పద్మనాభం జూలైలో దివంగతులు అయ్యారు. దాంతో వైసీపీకి గోదావరి జిల్లాలలో ఎత్తిగిల్లేది ఎలా అన్నది అతి పెద్ద టాస్క్ గా మారింది. కసరత్తులో పార్టీ : అయితే ఏపీలో వరుసగా పలు జిల్లాలలో పార్టీ పరిస్థితులను గ్రౌండ్ లెవెల్ నుంచి సర్దుబాటు చేసుకుంటూ వస్తున్న జగన్ గోదావరి జిల్లాల మీద కూడా పూర్తి స్థాయి కసరత్తు చేస్తున్నారు అని అంటున్నారు. అదే విధంగా పలు చోట్ల పార్టీ పదవులలో మార్పులు చేస్తున్నారు. కొత్త వారికి బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇదే క్రమంలో గోదావరిలో కూడా పార్టీలో మౌలికమైన మార్పులు చేయడానికి జగన్ సిద్ధపడుతున్నారని అంటున్నారు. క్షేత్ర స్థాయి సమాచారాన్ని రప్పించుకున్న జగన్ ఈ విషయంలో గట్టిగానే ఫోకస్ పెట్టారని అంటున్నారు. గోదావరి జిల్లాలో సామాజిక సమీకరణల ప్రభావం అధికంగా ఉంటుంది. దాంతో ఏ మార్పు చేసినా దానికి అనుగుణంగా చేయాల్సి ఉంటోంది. ఇక జనంలో ఉంటూ గట్టిగా పనిచేసే వారు కావాలని పార్టీ అన్వేషిస్తోంది అని అంటున్నారు. ఒడ్డుకు చేరేనా : రాజకీయ గోదావరిని ఈదడం వైసీపీకి ఇపుడు అతి పెద్ద పరీక్ష అని చెబుతున్నారు. ఈ రోజున చూస్తే ఉభయ గోదావరి జిల్లాలో టీడీపీ జనసేన బలంగా ఉన్నాయి. పవన్ చరిష్మా పార్టీని శ్రీరామ రక్షగా ఉంది. దాంతో ఈ రెండు పార్టీలను ఢీ కొట్టే సమర్ధ నాయకత్వం కానీ వ్యూహాలు కానీ వైసీపీకి కొరవడుతున్నాయని అంటున్నారు. పార్టీ సైతం పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో క్యాడర్ కూడా డీ మోరలైజ్ అవుతోంది అని అంటున్నారు. దీంతో సీరియస్ గానే జగన్ ఈ వైపుగా చూస్తున్నారు అని వార్తలు వినిపిస్తున్నాయి. వైసీపీ గోదావరి జిల్లాలలో ఒడ్డుకు చేరుకునే మార్గం హైకమాండ్ కనిపెడుతుందా అన్నదే ఇపుడు చర్చగా ఉంది.

# అమెరికా, ఇరాన్ మధ్యలో సౌదీ !



అమెరికా - ఇరాన్ యుద్ధానికి ముందు సౌదీ అరేబియాలో 2022లో ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వంతో హౌతీలతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అక్కడ గత నాలుగేళ్లుగా శాంతి నెలకొంది. రియాద్, మక్కా, జెడ్డా వంటి నగరాల్లో సాధారణ జీవితం కొనసాగుతోంది. టూరిజం, ఆర్థిక కార్యకలాపాలు పెరిగాయి. విజన్ 2030 కింద ఆర్థిక వైవిధ్యీకరణ, పర్యాటకం, విదేశీ పెట్టుబడులు, మహిళలకు డ్రైవింగ్ వంటి సామాజిక సంస్కరణలు ముందుకు సాగాయి. రాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ నేతృత్వంలో అంతర్గత భద్రత కఠినంగా కొనసాగింది. బయట నుండి ముప్పు తక్కువగా ఉండేది. సౌదీ అధికారులు హౌతీలతో చర్చలు సాగించి యెమెన్ నుంచి బయటకు రావాలని ప్రయత్నించారు. అయితే గాజా యుద్ధం కారణంగా ఆగిపోయింది. ఢిల్లీలో హైటెన్షన్.. రంగంలోకి 23 వేల మంది పోలీసులు అయితే ప్రస్తుతం పరిస్థితులు తీవ్రంగా క్షీణించాయి. హౌతీలు తరచుగా దాడులు చేస్తున్నారు. రియాద్ కింగ్ ఖాలిద్ విమానాశ్రయం, అభా విమానాశ్రయం, జాజాన్, నజ్రాన్, ఖమీస్ ముషైత్ వంటి దక్షిణ నగరాలు దాడులకు గురవుతున్నాయి. సౌదీ యెమెన్ లో కౌంటర్ ఎఫెన్సివ్ ప్రారంభించింది. దీంతో హౌతీలు సౌదీ లోపలి ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. కింగ్ ఖాలిద్ విమానాశ్రయం, అభా విమానాశ్రయం మీద దాడుల్లో ముగ్గురు మరణించగా, 36 మంది సూడానీ, ఈజిప్షియన్, అల్జీరియాను పౌరులు గాయపడ్డారు. విమానాలు దెబ్బతిన్నాయి. దక్షిణ ప్రాంతంలో జరిగిన దాడుల్లో 73 మంది పౌరులు గాయపడ్డారు. ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ మీద దాడుల్లో అమెరికా విమానాలు దెబ్బతిన్నాయి. 45 ఎమ్ క్యూ రీపర్స్ సహా 81 విమానాలు, డ్రోన్లు దెబ్బతిన్నాయి. దాదాపు 20 మంది అమెరికా సైనికులు మరణించారు. 3.3 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్లు అంచనా. మైక్రోసాఫ్ట్ ఘాటు కౌంటర్ యూఏఈలో 43 లక్షల మంది, సౌదీలో 27 లక్షల మంది, మొత్తం గల్ఫ్ సహకార మండలి లోని సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్, బహ్రెయిన్, ఒమన్ దేశాల్లో కోటిమంది భారతీయులు ఉన్నారు. భారత రాయబార కార్యాలయం భారతీయులకు ‘అప్రమత్తంగా ఉండండి. అవసరమైతే ఇంట్లోనే ఉండండి. స్థానిక అధికారుల సూచనలు పాటించండి. వీడియోలు, న్యూస్ లు షేర్ చేయవద్దు’ అని చెబుతున్నారు. దుబాయ్ లో పరిస్థితులు స్థిరంగా ఉన్నప్పటికీ సౌదీలో భద్రత సవాళ్లు ఎక్కువగా ఉన్నాయి.

# జిల్లా ఏర్పాటు అంటే సరిహద్దులు మార్చడం కాదు: హరీశ్ రావు

సిద్ధిపేట : ‘సిద్ధిపేట జిల్లా పదేళ్ల ఉత్సవాలు’ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిసున్న కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత హరీశ్ రావు, ప్రముఖ రచయిత నందిని సిద్ధారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిద్ధిపేట చరిత్ర, తెలంగాణ చరిత్రను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత గురించి తెలిపారు. ‘ఎంతో మంది విద్యార్థులు ప్రాణ త్యాగాలకు ఫలితమే మన తెలంగాణ రాష్ట్రం. ప్రొఫెసర్ జయశంకర్ వంటి వారు జీవిత కాలం తెలంగాణ కోసం తపించారు. నీకు పదవి కావాలా, తెలంగాణ కావాలా అని కేసీఆర్‌ను అడిగితే తెలంగాణ కావాలని కోరుకున్నారు కేసీఆర్. 2001లో కేసీఆర్ అన్ని పదవులు వదలి తెలంగాణ ఉద్యమ బాట పట్టారు. 2014లో ఆమరణ దీక్ష అనే చావు నోట్లో తల పెట్టి మరీ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. రాష్ట్రాన్ని సాధించి పక్కకు తప్పుకోలే. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధిని పరుగులు పెట్టించారు ఆయన. తెలంగాణ వచ్చిన నాడు 5 మెడికల్ కాలేజీలు ఉంటే, 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్న రాష్ట్రంగా మారింది. తెలంగాణ ఏర్పడిన నాడు 2780 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే నేడు 10,000 సీట్లున్నాయి. ధాన్యం పంటలో, ఎంబీబీఎస్ సీట్లలో, డాక్టర్ల ఉత్పత్తిలో నేడు దేశంలో అగ్రస్థానంలో ఉంది. ఒకప్పుడు బెంగాల్ ఈ రోజు ఏం చేస్తుందో, రేపు దేశం అది చేస్తుంది అనే నానుడి ఉండే. ఈ రోజు తెలంగాణ ఏది ఆచరిస్తుందో రేపు దేశం అది ఆచరిస్తుంది అనేలా రాష్ట్రాలన్ని అభివృద్ధి చేశారు. పరిపాలన, అభివృద్ధి నేపథ్యంలో కేసీఆర్ జిల్లాలను విభజించారు. జిల్లా ఏర్పాటు అంటే.. బౌండరిస్ ఏర్పాటు కాదు. ప్రజలకు సత్వరసేవలు అందాలనే ఉద్దేశ్యంతోనే జిల్లాలుగా విభజించాం. జిల్లా ఏర్పాటుతో లబ్ది పొందని కుటుంబమే లేదు. సిద్ధిపేట జిల్లా ఏర్పడక ముందు ఎలా ఉంది.. జిల్లా ఏర్పాటు తరువాత ఎలా ఉంది. రేపటి సిద్దిపేట ఎలా ఉండబోతోంది.. అనే దృక్పథంతో పనిచేయాలి’ అని హరీశ్ రావు పేర్కొన్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో పేలిన మందుపాతర.. నలుగురు జవాన్లకు తీవ్ర గాయాలు

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మందుపాతర పేలుడు కలకలం రేపింది. మందుపాతరను నిర్వీర్యం చేసే క్రమంలో ప్రమాదవశాత్తు పేలుడు సంభవించడంతో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ బృందానికి చెందిన నలుగురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని బొడ్రాజదర్ కల్వర్టు వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. మందుపాతరను గుర్తించిన అనంతరం దానిని నిర్వీర్యం చేసేందుకు వెళ్లిన బాంబు నిర్వీర్య బృందం సభ్యులు ఈ ప్రమాదానికి గురయ్యారు. పేలుడులో గాయపడిన జవాన్లను వెంటనే సుక్మా జిల్లా కుంట ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించినట్లు సమాచారం. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ప్రత్యేక చికిత్స అందించాల్సిన అవసరం ఉందని సమాచారం. అయితే, పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు.. గాయపడిన జవాన్ల ఆరోగ్య పరిస్థితిపై అధికారిక సమాచారం వెల్లడికావాల్సి ఉంది.

# గంజాయి రహిత సమాజమే లక్ష్యం

## కాకినాడ ఎస్పీ జి. బిందుమాధవ్





కాకినాడ అక్టోబర్ 9 జి ఎస్ బి వార్త : గంజాయి, ఇతర మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ పిలుపునిచ్చారు. సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన 'ఆపరేషన్ త్రిశూల్' అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీస్ శాఖ చేపట్టిన "రైజ్ ఎగైనెస్ట్ గాంజా" ఉద్యమంలో విద్యార్థులు క్రియాశీలక భాగస్వాములు కావాలని కోరారు. మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై సమాచారం ఇచ్చే వారికి తగిన నగదు బహుమతి అందజేస్తామని, వివరాలను 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే: రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ ధరించాలని ఎస్పీ సూచించారు. అతివేగం, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వాడటం వంటి నిర్లక్ష్య వైఖరి ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం: డిజిటల్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. అపరిచిత లింకులు క్లిక్ చేయడం, ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, నకిలీ పెట్టుబడి పథకాలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, పిన్, ఓటీపీ వంటివి ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పారు. సైబర్ మోసానికి గురైతే తక్షణమే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే అనధికారిక లోన్ యాప్‌ల ఉచ్చులో పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని, ఆపదలో ఉన్నవారు 112 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. క్యాంపస్‌లో ర్యాగింగ్‌కు తావులేదు: 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్'లో భాగంగా కళాశాలల్లో ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. సీనియర్లు జూనియర్లతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారిలో ఉన్న బిడియాన్ని, భయాన్ని పోగొట్టి ఆత్మవిశ్వాసాన్ని నింపాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, ఎస్బీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్, ఈగల్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వరరావు, జగ్గంపేట సీఐ తిరుపతి రావు, గండేపల్లి ఎస్సై యు. వి. శివనాగబాబు, విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జి. సురేష్, డీన్ వై.కె.ఎస్. సుబ్బారావు, యాంటీ ర్యాగింగ్ కన్వీనర్ డాక్టర్ ఐ. రమేష్ రాజా, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐలు జాతీయ అధ్యక్షుడు బికాష్ రంజన్ భట్టాచార్య నివాసంపై దాడి

## కాకినాడ కోర్టు వద్ద న్యాయవాదుల ధర్నా




కాకినాడ సిటీ అక్టోబర్ 9 జి ఎస్ బి వార్త : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (AILU) జాతీయ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది బికాష్ రంజన్ భట్టాచార్య కోల్‌కతాలోని నివాసంపై గురువారం తెల్లవారుజామున జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఐలు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ జిల్లా కోర్టు నూతన భవనం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా అధ్యక్షులు మేడపాటి ధర్మారెడ్డి మాట్లాడుతూ, దుండగులు భట్టాచార్య నివాసంపై దాడికి తెగబడి తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రశ్నిస్తున్న ఆయన గొంతును నొక్కేందుకే ఈ కుట్ర పన్నారని మండిపడ్డారు. అణచివేతకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడుతున్న ఒక గొంతును నిశ్శబ్దం చేయడానికి పాల్పడిన ఈ పిరికిపందల చర్యను తీవ్రంగా నిరసిస్తున్నామని చెప్పారు. ఈ దాడికి పాల్పడిన వారిని, దీని వెనుక ఉన్న సూత్రధారులను వెంటనే గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ న్యాయవాది మహ్మద్ జవహర్ ఆలీ మాట్లాడుతూ, దేశంలో న్యాయవాదులను లక్ష్యంగా చేసుకుని వరుస దాడులు, బెదిరింపులకు పాల్పడటం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య, వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్న న్యాయవాదులను భయభ్రాంతులకు గురిచేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమవడం సహేతుకం కాదన్నారు. ఎటువంటి భయం లేకుండా వృత్తిని కొనసాగించే స్వేచ్ఛ, నిర్భయంగా అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు న్యాయవాదులకు ఉన్నాయని, ఈ దాడి న్యాయవాద వ్యవస్థ స్వేచ్ఛపై జరిగిన దాడిగా పరిగణించాలని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐలు కాకినాడ నగర అధ్యక్షులు వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి కె. నాగజ్యోతి, నాయకులు రాగాల శివ, సిహెచ్. సత్తిరాజు, కె.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, శైలజ, రమాదేవి, దమయంతి, సఫియా, లక్ష్మినారాయణ, మంగరాజు, దుర్గా భవాని, కె.ఎస్.ఎన్. మూర్తి, ప్రభుదాసు, ప్రవీణ, ప్రసాద్ తదితర న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవస్థానంలో పారదర్శకంగా "డిజిటల్ సేవలు"

అన్నవరం, (జి ఎస్ బి వార్త), అక్టోబర్ - 9 : అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో డిజిటల్ సేవలు పారదర్శకంగా సాగుచున్నాయని ఈఓ నల్లం సూర్యచక్రధరరావు పేర్కొన్నారు. శుక్రవారం దేవస్థానంలో భక్తులకు అందుచున్న డిజిటల్ సేవల విధానాన్ని పరిశీలించారు. రత్నగిరికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం మరియు పారదర్శకత కోసం డిజిటల్, క్యాష్‌లెస్ విధానాలను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా పడమర రాజగోపురం వద్ద ఉన్న టిక్కెట్ కౌంటర్లలో పిఓఎస్ మెషీన్ల పనితీరు, ఆన్‌లైన్ టిక్కెట్ల జారీ మరియు క్యాష్‌లెస్ (డిజిటల్ చెల్లింపుల) విధానం ఏ విధంగా సాగుతోందనే అంశాలపై కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. కౌంటర్ల యందు వినియోగించు పిఓఎస్ స్కోర్ మరియు పేమెంట్ మెషీన్లు ఏవిధంగా పనిచేస్తున్నాయి,నెట్‌వర్క్ లేదా సాంకేతిక సమస్యలు ఏమైనా వస్తున్నాయా అని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సన్నిధి మరియు ఇతర కౌంటర్ల వద్ద భక్తుల క్యూ మార్గాల తీరు, టికెట్స్ పొందడానికి,డిజిటల్ చెల్లింపులు పూర్తి కావడానికి భక్తులకు ఎంత సమయం పడుతుందనేది క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులు నగదు రహిత చెల్లింపులు మరింత సులభంగా చేసి, సమయం మరింత ఆదా అగుటకు ఫోన్ నెట్వర్క్ లో ఎటువంటి సాంకేతిక సమస్యలు ఏర్పడకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ఆసమయంలో అక్కడున్న భక్తులు మరియు సిబ్బందిని సాంకేతిక సమస్యలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. రత్నగిరిపై ఏర్పాటు చేస్తున్న సెల్ సిగ్నల్ టవర్స్ ద్వారా భక్తులకు ఎలాంటి సాంకేతిక అంతరాయాలు కలగకుండా,స్వామివారి సేవలకు సంబంధించిన వివిధ టిక్కెట్ల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఈఓ చక్రధరరావు తెలియజేసారు. అనివేటి మండపంలో గల 'స్వామివారి నమూనామూర్తుల' మండపాన్ని పరిశీలించి, సూపరింటెండెంట్ అధికారికి కొన్ని మార్పులు సూచించారు. ఈవో వెంట సూపరింటెండెంట్లు పప్పుల వెంకట రమణ, చిక్కాల సాయిబాబా, బిఎస్ఎన్ రాజు,అమ్మిరాజు, తదితర అధికారులు ఉన్నారు.



# 34 శాతం బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ల జీవోల కొట్టివేత



ఆత్రేయపురం (జీఎస్ బి వార్త) అక్టోబర్ 9 : ముఖ్యమంత్రి గారు మీరు ఇచ్చిన జీవోలు సక్రమంగా లేవని ,కోర్టులు బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ల జీవోలు కొట్టివేసాయి. కోర్టులకు ఏదో పార్టీ వెళ్లి అడ్డుకుంటున్నాయి అంటున్నారు, కోర్టులకు మీ మాటలలో చిత్తశుద్ధి కాదు, జీవోలలో చిత్తశుద్ధి ఉండాలి. కోర్టులకు ఎవరు వెళ్లిన స్టే ఇవ్వకుండా జీవోలు సక్రమంగా ఇచ్చి ఉండాలి. బీసీ లకు ఎలక్షన్లలో ఇచ్చిన ప్రధాన హామీ 50 సంవత్సరాలకే వృద్ధాప్య పింఛన్ అన్నారు, ఆ హామీ గుర్తు ఉన్నట్టు ఎక్కడా మాట్లాడటం లేదు. ముఖ్యంగా మీ గురించి మీ దేవాదాయ శాఖ మంత్రి కి తెలియక దేవాలయాలలో వర్షాల కోసం వరుణ జపాలు చేస్తున్నారు. వద్దని చెప్పండి ఎందుకంటే మీరు ఎప్పుడు తలుసుకుంటే అప్పుడు వర్షాలు పడతాయని చెప్పారు.

# వనదుర్గమ్మ ఆలయంలో వైభవంగా "ఖడ్గమాల" పూజలు

## అమ్మవారికి ఘనంగా చండీ హోమం



అన్నవరం,(జి ఎస్ బి వార్త), అక్టోబర్ - 9 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం రత్నగిరిపై వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా "ఖడ్గమాల పూజలు,చండీహోమం" అత్యంత వైభవంగా నిర్వహించారు. నూతన ఆర్జిత సేవగా ప్రారంభమైన ఖడ్గమాల పూజలు ఉదయం 7.30 నుండి 8.30 వరకూ నిర్వహించారు. 1116/- రూపాయల టిక్కెట్ రుసుముతో పలువురు భక్తులు ఖడ్గమాల పూజలలో పాల్గొన్నారు. పూజలు అనంతరం వారందరికీ అమ్మవారి రాగి రూపు,కంకణం,అమ్మవారి కుంకుమ,శేషవస్త్రం, 250 గ్రాముల పులిహోర ప్రసాదంగా అందజేశారు. అనంతరం ఉదయం 9 గంటలకు అమ్మవారికి చండీహోమం ప్రారంభించారు. రూ. 750/- చెల్లించిన భక్తులు చండీహోమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవాచనం, మండపారాధన,అమ్మవారికి మూల మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు. హోమం వద్ద విశేష పూజలు అనంతరం ఉదయం 11 గంటలకు అర్చకులు, ఋత్వికులు హోమ గుండంలో పవిత్ర ద్రవ్యాలు సమర్పించి చండీహోమానికి ఘనంగా పూర్ణాహుతి గావించారు. భక్తులు ఈసందర్భంగా వనదుర్గమ్మను దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు , వ్రతపురోహితులు మరియు వేదపండితులు,ఋత్విక బృందం ప్రయాగ రాంబాబు, చర్లపిళ్ళ ప్రసాద్ శర్మ తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, అధికారులు,సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు టీడీపీ కట్టుబడి ఉంది: మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి



కాకినాడ రూరల్ అక్టోబర్ 9 జి ఎస్ బి వార్త : స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యానికి తెలుగుదేశం పార్టీ పూర్తిగా కట్టుబడి ఉందని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచీ బీసీలు టీడీపీకి వెన్నెముకగా ఉన్నారని, వారి రాజకీయ, ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తెచ్చారని వారు గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు ఎన్టీఆర్ 24 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, చంద్రబాబు నాయుడు వాటిని 34 శాతానికి పెంచారని తెలిపారు. అయితే, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం వాటిని తిరిగి 24 శాతానికి తగ్గించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసిందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పుల కారణంగా న్యాయపరమైన చిక్కులు ఎదురైనా, పార్టీ పరంగా బీసీలకు అత్యధిక స్థానాలు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షణీయమని కొనియాడారు. బీసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను బీసీ వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగుల ధర్నాకు మాల మహానాడు మద్దతు

## కరోనాలో వీరి సేవలు మరువలేనివన్న రత్నాకర్




కాకినాడ సిటీ అక్టోబర్ 9 జి ఎస్ బి వార్త : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టు వైద్య ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్ష శుక్రవారంతో ఐదవ రోజుకు చేరింది. శుక్రవారం కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ కాంటాక్ట్ వైద్య ఉద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో ఈ దీక్షను కొనసాగిస్తున్నారు. వీరికి మద్దతుగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ హాజరై వారికి సంఘీభావాన్ని ప్రకటించి ధైర్యం చెప్పారు. కరోనా సమయంలో వారి సేవలను మరువలేవని చెప్పారు. వైద్య ఉద్యోగులు ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా రోగులకు సేవలను అందించారని కొనియాడారు. ప్రభుత్వం తక్షణమే వీరి సేవలను పరిగణలో తీసుకొని రెగ్యులర్ చేయాలని రత్నాకర్ సూచించారు. అనంతరం రత్నాకర్ సంఘీబావానికి ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ధన్యవాదాలు ప్రకటించారు.

# ఉప్పాడ లో జక్కంపూడి 15వ వర్ధంతి



యు కొత్తపల్లి అక్టోబర్ 9(జి ఎస్ బి వార్త )కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో మాజీ మంత్రి స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు 15వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జ్యోతుల బాబులు ఆధ్వర్యంలో జక్కంపూడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహనరావు రాజకీయంలో వన్నె తెచ్చే పదవులు అలంకరించారని. బడుగు బలహీన వర్గాలకు అందరికీ బాసటగా నిలిచారన్నారు. రావు చిన్నారావు, ఆనాల సుదర్శన్,మెరుగు ఎల్లాజీ, చొక్కా సింగన్న,బొందు రాంబాబు, గోగు బుజ్జి,గౌరిసే కాపురెడ్డి,గాది గంగ బాబు,కొప్పిశెట్టి నాగేశ్వరరావు, గంటా శ్రీనివాస్ పెమ్మాడి జాన్,దాసరి రాజు, రాయుడు సత్తిబాబు, బొమ్మిడి గోవిందు, శైల రాజా,కొండమూరి కామేశ్వరరావు తదితరులు జక్కంపూడి కి నివాళులు అర్పించారు.

# కాకినాడ జీజీహెచ్‌కు రూ. 95 వేల విలువైన స్లిట్ ల్యాంప్ విరాళం

## ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.వి. రావు ఔదార్యం



కాకినాడ సిటీ అక్టోబర్ 9 జి ఎస్ బి వార్త : పేద రోగులకు మెరుగైన నేత్ర వైద్య సేవలు అందించేందుకు ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వి. రావు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీజీహెచ్) నేత్ర విభాగానికి సుమారు రూ. 95,000 విలువైన అత్యాధునిక 'స్లిట్ ల్యాంప్' పరికరాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సత్యవాణి, నేత్ర వైద్య విభాగాధిపతి డాక్టర్ రమాభారతి పాల్గొని డాక్టర్ ఎస్.వి. రావును ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు, సేవల విస్తరణకు దాతల సహకారం ఎంతో అవసరమని, డాక్టర్ రావు చేసిన ఈ సాయం ఇతరులకు ఆదర్శప్రాయమని వారు కొనియాడారు. గతంలో రంగరాయ వైద్య కళాశాల, జీజీహెచ్‌లలో ప్రొఫెసర్‌గా సుదీర్ఘ సేవలందించిన డాక్టర్ ఎస్.వి. రావు, ఆ తర్వాత కాకినాడ కిరణ్ ఐ ఇన్‌స్టిట్యూట్, విజయనగరం మరియు హైదరాబాద్‌లలోని పుష్పగిరి ఐ ఇన్‌స్టిట్యూట్‌లకు డైరెక్టర్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయన కాకినాడ రెడ్‌క్రాస్ కార్నియా విభాగానికి గౌరవ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. ఆయన చూపిన సేవా దృక్పథాన్ని వైద్యులు, సిబ్బంది ప్రశంసించారు.

# విద్యాలయాలతో పాటు ప్రజలకు సాగినీటి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం అక్టోబర్ 9 జి ఎస్ బి వార్త : సమాజానికి విద్యాలయాలే దేవాలయాలని, గ్రామీణ ప్రాంతాలకు మారుమూల పల్లెలకు విద్యాభివృద్ధి తో పాటు త్రాగునీటిని అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్,టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామ పంచాయతీలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు చిన్నూరులో రూ. 11 లక్షల వ్యయంతో నూతన భవనాన్ని,వెంకటాపురం గ్రామంలో రూ. 11 లక్షల వ్యయంతో కూడిన నూతన పాఠశాల భవనంను, కొత్తూరు గ్రామంలో రూ. 17.20 లక్షల వ్యయంతో కూడిన వాటర్ హెడ్ ట్యాంకును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. గ్రామంలో విద్యాభివృద్ధితో పాటు ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాలు స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాల అభివృద్ధికి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు . విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు. నూతన పాఠశాల అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు విద్యా సౌకర్యాలు మెరుగుపడనున్నాయని, వాటర్ ట్యాంకు ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాకు ఉపయోగం కలగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము,సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్ కొత్త కొండబాబు, స్టేట్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు, జగ్గంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జనపరెడ్డి బాబు,మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకినాడ కార్పొరేషన్‌లో 66కు పెరగనున్న డివిజన్లు

## పునర్విభజన ప్రక్రియను వేగవంతం చేయాలి
## మున్సిపల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సీహెచ్ నాగ నరసింహారావు ఆదేశం




కాకినాడ సిటీ అక్టోబర్ 9 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరపాలక సంస్థలో వార్డుల పునర్విభజన పనులను వేగవంతం చేసి, ఎన్నికల నిర్వహణకు అవసరమైన తదుపరి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) సీహెచ్ నాగ నరసింహారావు అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లను 66కు పెంచే ప్రక్రియ 2011 జనాభా ప్రాతిపదికన చురుగ్గా సాగుతోందని తెలిపారు. పునర్విభజన పూర్తయిన వెంటనే వార్డుల వారీగా ఓటర్ల జాబితాల రూపకల్పన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల ఖరారు, రిజర్వేషన్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. మరో 9 పట్టణాల్లో కొనసాగుతున్న కసరత్తు ప్రాంతీయ పరిధిలోని 34 అర్బన్ లోకల్ బాడీలలో ఇప్పటికే 25 చోట్ల పునర్విభజన ముగిసిందని, కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లతో పాటు మరో ఏడు మున్సిపాలిటీల్లో పనులు కొనసాగుతున్నాయని ఆర్జేడీ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు నుంచి సానుకూల నిర్ణయం వచ్చిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో సుమారు 100 అర్బన్ లోకల్ బాడీలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నారు. అయితే ఎన్నికల షెడ్యూల్, విడతల వారీ ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల సంఘానిదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. సమీక్ష అనంతరం ఇటీవల శానిటేషన్ సూపర్‌వైజర్‌గా పదవీ విరమణ పొందిన నాయుడును ఆర్జేడీ నాగ నరసింహారావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, మేనేజర్ శిరీష్ కుమార్, అకౌంటెంట్ జయరాం, హెల్త్ సూపరింటెండెంట్ రామశాస్త్రి, శానిటేషన్ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 11న కాకినాడలో 'దసరా నృత్య మహోత్సవ్ -- 2026 '

## ఎమ్మెల్యే కొండబాబుకు ఆహ్వాన పత్రిక అందజేత

కాకినాడ సిటీ అక్టోబర్ 9 జి ఎస్ బి వార్త : నగరంలోని దంటు కళాక్షేత్రంలో ఈ నెల 11వ తేదీన 'దసరా నృత్య మహోత్సవ్ -- 2026' ఘనంగా నిర్వహించనున్నట్లు 'నృత్యాంజలి అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్' వ్యవస్థాపకులు, డైరెక్టర్లు హరి లోకేష్ శర్మ, కృష్ణవేణి, ఫెస్టివల్ డైరెక్టర్ హరి గురు శరవణ్ తెలిపారు. శుక్రవారం వారు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ను ఆయన స్వగృహంలో కలిసి, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, 11వ తేదీ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్విరామంగా నృత్య ప్రదర్శనలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కాకినాడలో ఈ తరహా ఉత్సవాన్ని నిర్వహించడం ఇది రెండవసారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 200 మందికి పైగా కళాకారులు పాల్గొంటారని వెల్లడించారు. రాత్రి 8 గంటలకు ముగింపు సభ జరగనుందని, అందులో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 25 మందికి 'శక్తి పురస్కారాలు' ప్రదానం చేయనున్నట్లు వివరించారు. కళాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ప్రదర్శనలను తిలకించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆర్గనైజర్లు సాత్విక సత్యవాడ, తటవర్తి అనూష తదితరులు ఉన్నారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.

వార్త
10-10-2026



# సినీ కబుర్లు

# ‘కామ్రేడ్ కల్యాణ్’ మూవీ రివ్యూ




నటీనటులు: శ్రీ విష్ణు- మహిమ నంబియార్- సత్య- టామ్ షైన్ చాకో- సుదర్శన్- రాధిక శరత్ కుమార్- సాయిచంద్- శత్రు- ఉపేంద్ర లిమాయే తదితరులు సంగీతం: విజయ్ బుల్గానిన్ ఛాయాగ్రహణం: సాయి శ్రీరామ్ రచన: భాను-నందు-కోన వెంకట్ నిర్మాత: వెంకట కృష్ణ దర్శకత్వం: జానకిరామ్ మారెళ్ల సీరియస్ సినిమాలతో మొదలుపెట్టి.. కామెడీ వైపు టర్న్ అయి.. ‘కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్’ అనే ట్యాగ్ తెచ్చుకున్నాడు శ్రీవిష్ణు. సామజవరగమన.. సింగిల్.. శ్వాగ్ లాంటి చిత్రాలతో అలరించిన అతను.. ఇప్పుడు ‘కామ్రేడ్ కళ్యాణ్’ అవతారం ఎత్తాడు. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంతో శ్రీవిష్ణు అలరించాడా? చూద్దాం పదండి.

కథ: కళ్యాణ్ (శ్రీవిష్ణు) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొంభైవ దశకంలో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న మాడుగుల అనే ఊరికి చెందిన కుర్రాడు. అక్కడ ఒక థియేటర్ లీజుకు తీసుకుని నడిపిస్తుంటాడు. ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఒరియా అమ్మాయి సితార దేవి (మహిమ నంబియార్)తో అతను ప్రేమలో పడతాడు. తర్వాత ఆమె తెలుగమ్మాయే అని.. ఒక పెద్ద సమస్యలో చిక్కుకుని ఆ ఊరికి వచ్చిందని తెలుస్తుంది. ఆమెను ఆ సమస్య నుంచి బయటపడేయడం కోసం అనూహ్యంగా నక్సలైట్ అవతారం ఎత్తాల్సి వస్తుంది కళ్యాణ్. సింపుల్ అనుకున్న విషయం కాస్తా సీరియస్ అయి అతను అడవుల్లో అన్నలతో పాటు అడుగు వేయాల్సిన పరిస్థితి వస్తుంది. ఇంతకీ సితారకు వచ్చిన సమస్యేంటి.. దానికి కళ్యాణ్ నక్సలైట్ కావడానికి సంబంధమేంటి.. ఈ ఉచ్చు నుంచి అతను బయటపడ్డాడా లేదా అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ: నక్సలిజం అన్నది చాలా సీరియస్.. సెన్సెటివ్ సబ్జెక్ట్. హీరో ఆ అవతారం ఎత్తాడంటే ఆ కథ నడిచే టోనే వేరుగా ఉంటుంది. కానీ శ్రీ విష్ణు ఏమో ఈ మధ్య వరుసగా కామెడీ సినిమాలు చేస్తున్న హీరో. ఉన్నట్లుండి అతను ఇంత సీరియస్ పాత్ర ఎందుకు చేస్తున్నాడబ్బా అనుకున్నారంతా. కానీ తీరా చూస్తే ఇది కూడా కామెడీ సినిమానే అని ప్రోమోలు క్లారిటీ ఇచ్చాయి. మరి సీరియస్ సబ్జెక్టులో కామెడీ ఎలాగబ్బా అనే సందేహాల మధ్య ‘కామ్రేడ్ కళ్యాణ్ థియేటర్లో కూర్చుంటే.. ఈ కథ కొంచెం మింగుడుపడనట్లే సాగుతుంది. నక్సలైట్లు ఇంత సిల్లీగా వ్యవహారాలు నడుపుతారా.. పోలీసులు ఇంత డమ్మీగా ఉంటారా.. ఒక మామూలు కుర్రాడు ఇద్దరితో ఇలా ఆడేసుకుంటాడా అనిపించేలా ఇందులో కథ నడుస్తుంది. కానీ కథ-పాత్రల గురించి ఎక్కువ ఆలోచించకుండా.. లాజిక్కులేమీ పట్టించుకోకుండా.. కేవలం కామెడీ మీదే ఫోకస్ చేసి నవ్వుకుంటాం అంటే మాత్రం శ్రీవిష్ణు అండ్ గ్యాంగ్ టైంపాస్ వినోదాన్ని అందిస్తుంది. ‘కామ్రేడ్ కళ్యాణ్’లో నక్సలిజంను కామెడీగా ఏమీ చూపించలేదని.. సిచువేషన్లన్నీ సీరియస్ గానే ఉంటాయని.. కానీ చూసే ప్రేక్షకులకు మాత్రం ఫన్నీగా అనిపించి నవ్వుకుంటారని చెప్పాడు శ్రీవిష్ణు. ఐతే తను చెప్పినంత సీరియస్ గా ఏమీ ఈ కథ నడవలేదు. ఛ్షలా కన్వీనియెంట్ గా.. చాలా తేలికగా కథను నడపించారిందులో. తన అవసరం కోసం అనుకోకుండా నక్సలైట్ వేషంవేసిన హీరో.. ఒరిజినల్ నక్సలైట్లు-పోలీసుల మధ్య చిక్కుకుని నానా తంటాలు పడే ఈ సినిమా లైన్ నిజానికి భలే ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. ఈ లైన్ ను పకడ్బందీగా చెబితే.. ‘కామ్రేడ్ కళ్యాణ్’ క్రేజీ మూవీ అయ్యేది. కానీ లైన్ బాగున్నప్పటికీ.. ఈ వ్యవహారాన్ని అవసరమైన తీవ్రతతో చూపించలేదు. కామెడీ సినిమాలో ఇంటెన్సిటీ ఎందుకు అనిపించొచ్చు. కానీ శ్రీవిష్ణు చెప్పినట్లు ఆ సీరియస్నెస్ ఉంటేనే కథ పండుతుంది. సిచువేషన్ ను సీరియస్ గా చూపించి అందులోంచి నవ్వులు పండించవచ్చు. కానీ ‘కామ్రేడ్ కళ్యాణ్’ రైటర్లు కానీ.. దర్శకుడు కానీ.. ఈ కథను ఎక్కడా సీరియస్ గా చెప్పే ప్రయత్నం చేయలేదు. కథనంతా కూడా కామెడీగానే డీల్ చేశారు. దాని వల్ల భలేగా అనిపించాల్సిన సినిమా కాస్తా.. జస్ట్ ఓకే అనిపించేలా తయారైంది. తన జీవితాన్నే రిస్కులో పెట్టుకుని హీరో నక్సలైట్ అయిపోవడానికి ఇందులో బలమైన కారణం కనిపించదు. హీరోయిన్ కోసం ఇదంతా చేస్తాడని చూపిస్తారు కానీ.. ఆమెతో అతడి ప్రేమకథను సరిగా బిల్డ్ చేయకపోవడం.. హీరో ఆ నిర్ణయం తీసుకోవడం వెనుక బలమైన ఎమోషన్ లేకపోవడం వల్ల ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోలేం. ఇక నక్సలైట్లలో కలిసిపోయాక హీరో వేసే ఎత్తుగడలు.. దానికి దళం నాయకులు స్పందించే తీరు.. నక్సలైట్లను పట్టుకోవడానికి పోలీసులు చేసే ప్రయత్నాలు.. మంత్రి గారి కిడ్నాప్ వ్యవహారం.. వేటినీ సీరియస్ గా తీసుకోని విధంగా.. కొంచెం సిల్లీగా నడిపించారు. కానీ కథ-పాత్రలు ఎలా ఉన్నాయన్నది పక్కనపెడితే.. ‘కామ్రేడ్ కళ్యాణ్’లో కామెడీ డోస్ కు అయితే ఢోకా లేదు. ముందే అన్నట్లు లాజిక్కులు పక్కన పెట్టి ఇందులో కామెడీ పంచులను ఎంజాయ్ చేయొచ్చు. శ్రీవిష్ణు క్యారెక్టర్ నుంచి ప్రేక్షకులు ఆశించే సెటైరికల్ ఫన్ ఇందులో కూడా వర్కవుట్ అయింది. అతడి వన్ లైనర్స్ బాగా పేలాయి. సత్య రూపంలో అతడికి భలే తోడు దొరికాడు. ఇద్దరూ కలిసి కొన్ని సీన్లలో భలే కామెడీ చేశారు. శ్రీ విష్ణు కోసం సత్య రాసే ఇంగ్లిల్ లవ్ లెటర్ సీన్.. శ్రీవిష్ణు-సత్య నక్సలైట్ల మధ్య చిక్కుకున్నాక పడే పాట్ల నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు.. హిలేరియస్ గా అనిపిస్తాయి. ఇద్దరూ తమదైన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను నవ్విస్తారు. వారి కెమిస్ట్రీ బాగా వర్కవుట్ అయింది. ముఖ్యంగా సూపర్ ఫాంలో ఉన్న సత్య.. మరోసారి చక్కిలిగింతలు పెట్టాడు. తన పాత్ర బ్బగానే పేలింది. వెన్నెల కిషోర్ ఉన్నది ఒక్క సీన్లోనే అయినా.. మాస్ మెచ్చే కామెడీతో అలరించాడు. శ్రీవిష్ణు తన మీద తాను పంచ్ వేసుకోవడమే కాదు.. అతడితో పాటు ఇండస్ట్రీ జనాల మీద.. వేరే సినిమాల రెఫరెన్సులతో వేసిన పంచులు పేలాయి. టామ్ షైన్ చాకో పోలీస్ క్యారెక్టర్ అంటే చాలా ఊహించుకుంటాం కానీ.. దాన్ని సరిగా డిజైన్ చేయలేదు. అది ఇటు కామెడీగానూ లేక.. అటు అంత సీరియస్ గానూ సాగక అంతగా ఇంపాక్ట్ వేయలేకపోయింది. తొలి గంటలో కొన్ని కామెడీ సీన్ల వరకు ఓకే అనిపించే ‘కామ్రేడ్ కళ్యాణ్’ ఇంటర్వెల్ దగ్గర క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. కానీ దాన్ని నిలబెట్టే స్థాయిలో ద్వితీయార్ధం సాగలేదు. పడుతూ లేస్తూ సాగే ద్వితీయార్ధంలో కూడా అక్కడక్కడా కామెడీ వర్కవుట్ అయింది. చివరికి ఓ సందేశంతో ముగిసే ‘కామ్రేడ్ కళ్యాణ్’ అంత గొప్ప అనుభూతిని ఇవ్వదు. అలా అని ఇది బోర్ కొట్టించే సినిమా కూడా కాదు. ఎక్కువ అంచనాలు పెట్టుకోకుండా టైంపాస్ వినోదం కోసమైతే ఒక లుక్కేయొచ్చు. నటీనటులు: శ్రీవిష్ణు కామెడీ టైమింగ్ కు బాగా కుదిరే పాత్రే పడింది ‘కామ్రేడ్ కళ్యాణ్’లో. తన వరకు ప్రతి సన్నివేశంలోనూ ఎంటర్టైన్ చేశాడు. తన నుంచి ఆశించే వినోదాన్ని అతను ఇచ్చేశాడు. కొన్ని సన్నివేశాల్లో ఎమోషన్లను కూడా బాగా పలికించాడు. మహిమ నంబియార్ చూడ్డానికి బాగుంది. నటన కూడా ఓకే. తన పాత్ర అంత బలంగా లేకపోయినా.. మహిమ పెర్ఫామెన్స్ అయితే బాగానే సాగింది. సత్య ఈ సినిమాకు పెద్ద ఆకర్షణగా మారాడు. కొన్ని సన్నివేశాల్లో శ్రీవిష్ణును మించి నవ్వించాడు. తన హావభావాలు.. పంచులు బాగా పేలాయి. సుదర్శన్ కూడా తన వంతుగా కామెడీ డోస్ ఇచ్చాడు. వెన్నెల కిషోర్ కనిపించిన కాసేపు హంగామా చేసి వెళ్తాడు. నక్సలైట్ నాయకులుగా సాయిచంద్.. శత్రు ఇద్దరూ బాగా చేశారు. ఉపేంద్ర లిమాయే కామెడీ కామెడీ పెద్దగా వర్కవుట్ కాలేదు. రాధిక శరత్ కుమార్ పాత్రను మొదట్లో చూసి ఏదో అనుకుంటాం కానీ.. ఆమెను సరిగా ఉపయోగించుకోలేదు. తన పాత్రను తేల్చిపడేశారు. శ్రీకాంత్ అయ్యంగార్.. రఘుబాబు.. సరయు.. మిగతా ఆర్టిస్టులంతా ఓకే. సాంకేతిక వర్గం: ‘కామ్రేడ్ కళ్యాణ్’లో టెక్నికల్ వాల్యూస్ బాగున్నాయి. సాయి శ్రీరామ్ ఛాయాగ్రహణం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్. పల్లెటూరు.. అడవి నేపథ్యంలో సన్నివేశాలను సహజంగా.. అందంగా తీర్చిదిద్దాడు. విజువల్స్ ఆద్యంతం ఆకట్టుకుంటాయి. విజయ్ బుల్గానిన్ పాటలు ఒక మోస్తరుగా అనిపిస్తాయి. ఒరియా అమ్మాయి పాట వినసొంపుగా సాగింది. బీజీఎం బాగానే కుదిరింది. ప్రొడక్షన్ వాల్యూస్ కు ఏమీ ఢోకా లేదు. సినిమాకు అవసరమైన మేర ఖర్చుపెట్టారు. క్వాలిటీ చూపించారు. ఇక రైటింగ్ విషయానికి వస్తే ‘కామ్రేడ్ కళ్యాణ్’ మూల కథ బాగుంది. ‘సామజవరగమన’తో పేరు సంపాదించిన భాను-నందు క్రియేట్ చేసిన కామెడీ సిచువేషన్లు.. పంచులు కూడా పేలాయి. కానీ స్క్రిప్టులో బిగి మాత్రం లేదు. నక్సలిజం మీద కథను మరీ ఇంత నాన్ సీరియస్ గా నడిపించడం మిక్స్డ్ ఫీలింగ్ ఇస్తుంది. దర్శకుడు జానకిరామ్ మారెళ్ళ కామెడీని బాగానే డీల్ చేయగలడనడానికి అనేక సన్నివేశాలు రుజువుగా నిలుస్తాయి. తన కామెడీ ఫ్లో బాగుంది. కానీ సీరియస్ గా కథ చెప్పాల్సిన చోట మాత్రం మరీ తేలిగ్గా నడిపించేశాడు.

## క్యూట్‌నెస్ రీలోడెడ్.. త్రిధా చౌదరి!



టాలీవుడ్‌లో యువ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల తార త్రిధా చౌదరి. క్యూట్ లుక్స్‌తో టాలీవుడ్ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ భామ, ఒకప్పుడు స్టార్ హీరోయిన్ త్రిష లేని లోటును భర్తీ చేసేలా ఉందంటూ సోషల్ మీడియాలో అభిమానులు ప్రశంసిస్తున్నారు. కేవలం గ్లామరస్ పాత్రలకే పరిమితం కాకుండా.. వరుస చిత్రాలతో పాటు వైవిధ్యమైన వెబ్ సిరీస్‌ల ద్వారా తన ఇమేజ్‌ను మరింత పెంచుకునే పనిలో పడ్డారు. ప్రయోగాత్మక సిరీస్‌లలో ఈ బ్యూటీ కనబరిచిన అత్యుత్తమ నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. మరోవైపు సామాజిక మాధ్యమాలలోను త్రిధా జరంత స్పీడ్ మీద ఉంది. ఇటీవల త్రిధా చౌదరి షేర్ చేసిన ఒక లేటెస్ట్ బ్లూ-థీమ్డ్ అఫీషియల్ గ్లామర్ లుక్ ఫోటోషూట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోగ్రాఫ్ కి ఫ్యాన్స్ నుంచి స్పందనలు అనూహ్యం. --సీఈవో ఆఫ్ హెర్ వోన్ లిటిల్ యూనివర్స్-- అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌తో త్రిధ షేర్ చేసిన ఈ పోస్ట్ కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంటోంది. త్రిధ సోషల్ మీడియా ప్రొఫైల్‌లో కనిపిస్తున్న ఈ స్టైల్, కాన్ఫిడెన్స్ .. ఇండిపెండెంట్ పర్సనాలిటీకి అభిమానులు ఫిదా అవుతున్నారు. ఈ పోస్ట్‌కు నెటిజన్ల నుంచి భారీ స్పందన లభించడమే కాక .. కామెంట్ సెక్షన్ అభిమానుల ప్రేమతో నిండిపోయింది. ఈ బ్యూటీ పోస్ట్‌లపై స్పందిస్తూ ఫ్యాన్స్ తనను -బాస్ లేడీ- అని, -ఫ్రెష్ ఎయిర్ ఫర్ ది సోల్- అని కొనియాడుతున్నారు. కేవలం అందం మాత్రమే కాకుండా తనదైన శైలిలో సానుకూల విషయాలను షేర్ చేస్తూ డిజిటల్ కమ్యూనిటీతో ఎప్పుడూ టచ్‌లో ఉంటున్నారు. తెరపై ఎంత గ్లామర్‌గా కనిపిస్తారో.. నిజ జీవితంలోనూ అంతే పరిణతితో కూడిన ఆలోచనలు, సెల్ఫ్-యాక్సెప్టెన్స్ మ్యాటర్స్ లో యువతకు స్ఫూర్తినిస్తున్నారు. ఆకర్షణీయమైన రూపంతో పాటు చక్కటి వ్యక్తిత్వం త్రిధాను ఇండస్ట్రీలో ప్రత్యేకంగా నిలబెడుతోంది. ఇక కెరీర్ పరంగా చూస్తే.. 2026లో త్రిధా చౌదరి పలు క్రేజీ ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్, బెంగాలీ పరిశ్రమలలో దూసుకుపోతున్న ఈ భామ గతంలో ఆశ్రమ్, బందిష్ బండిట్స్ వంటి సూపర్ హిట్ వెబ్ సిరీస్‌లతో సంచలనం సృష్టించారు. ఈ ఏడాది (2026)లో నటిస్తున్న పలు చిత్రాలు, వెబ్ ప్రాజెక్ట్‌లు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ముఖ్యంగా ట్రెండింగ్ ప్రాజెక్ట్‌లు..మోస్ట్ అవేటెడ్ -ఆశ్రమ్- కొత్త సీజన్ షూటింగ్ విశేషాలతో త్రిధా పేరు మరోసారి సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వెండితెరపై తన అభినయంతో, డిజిటల్ వేదికలపై గ్లామర్ ఫోటోషూట్‌లతో నిత్యం ట్రెండింగ్‌లో ఉండే త్రిధా చౌదరి.. మునుముందు మరింత వైవిధ్యమైన పాత్రలతో తన మార్కును చూపించడానికి సిద్ధమవుతున్నారు. నటనలో త్రిధా అంకితభావం.. ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకునే తత్వమే ఆమెను ప్రేక్షకుల అభిమాన తారగా నిలబెడుతోంది. భవిష్యత్ ప్రాజెక్ట్‌లతో ఈ బ్యూటీ మరింత విజయవంతమైన మైలురాళ్లను అందుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# గంగూలీ ఫ్యాన్స్ పవర్ అంటే అది!



భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ బయోపిక్ -దాదా-లో బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు ప్రధాన పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. పోస్టర్ నాసిరకంగా ఉందంటూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో హడావుడిగా రూపొందించి నట్లుగా ఉందని క్రీడాభిమానులు, నెటిజన్లు సోషల్ మీడియాలో పెదవి విరిచారు. ఈ విమర్శలపై తాజాగా రాజ్‌కుమార్ రావు స్పందించారు. పోస్టర్ రూపకర్తలు తమ తప్పు నుంచి పాఠం నేర్చుకున్నారని వ్యాఖ్యానించారు. -ఆ పోస్టర్‌ను తయారు చేసినవారు తప్పు తెలుసుకున్నారు. తగిన పాఠం నేర్చుకున్నారు. ఇలాంటి విషయాల్లో హడావుడి చేయకూడదని తగిన సమయం తీసుకుని నాణ్యతతో రూపొందించాలని వారికి అర్థమైంది- అని రాజ్‌కుమార్ తెలిపారు. ఈ విమర్శల ద్వారా చిత్రబృందానికి మరొ ముఖ్యమైన విషయం కూడా బోధపడిందని రాజ్‌కుమార్ రావు పేర్కొన్నారు. భారతదేశంలో సౌరవ్ గంగూలీకి ఎంతటి పిచ్చి అభిమాన గణం ఉ ందో? ఈ సంఘటనతో మరోసారి స్పష్టమైందన్నారు. దాదా అభిమానులు ఆయనకు సంబంధించిన ప్రతి చిన్న విషయాన్ని ఎంతో ఆపేక్షతో, నిశితంగా గమనిస్తారని కాబట్టి వారి అంచనాలకు తగ్గట్లుగా ప్రమోషనల్ కంటెంట్‌ను తీసుకురావాల్సి ఉంటుందని చిత్ర బృందం గ్రహించిందని వ్యాఖ్యానించారు. ఈ బయోపిక్ కోసం సౌరవ్ గంగూలీని స్వయంగా కలవడంపై రాజ్‌కుమార్ రావు స్పందించారు. కొల్‌కతాలో దాదాతో సుదీర్ఘ సమయం గడిపినట్లు వెల్లడించారు. -మేము ఇద్దరం ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం. ఒక వ్యక్తి మనస్తత్వాన్ని, ఆలోచనా విధానాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి ఆయన వ్యక్తిగత విషయాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యం- అని అన్నారు. గంగూలీ తన జీవితాన్ని ఎంతో విస్పష్టంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా తన ముందు ఉంచారని కొనియాడారు. సౌరవ్ గంగూలీ భారత క్రికెట్ రంగంలో దిగ్గజమని, నేటి ఆధునిక భారత క్రికెట్ జట్టు విజయాలకు ఆయనే బలమైన పునాది వేశారని రాజ్‌కుమార్ రావు ప్రశంసించారు. -దాదా-గా అభిమానులు పిలుచుకునే గంగూలీ పాత్రను వెండితెరపై పోషించడం తనకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు. ఈ చిత్రంలో గంగూలీ క్రికెట్ ప్రస్థానంతో పాటు ఆయన నాయకత్వ పటిమ, జీవితంలో ఆసక్తికర ఘట్టాలను కూడా ఆవిష్కరించనున్నారు. ప్రస్తుతం రాజ్‌కుమార్ రావు నటించిన -ప్రహార్: ది ఉజ్వల్ నికమ్ స్టోరీ- అక్టోబర్ 16న థియేటర్లలో విడుదల కానుంది. దీంతో పాటు ఆయన చేతిలో -దాదా-, -స్త్రీ 3-, -రఫ్తార్- వంటి క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. -స్త్రీ 3-ఫ్రాంచైజీని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా ప్రేక్షకులను విశేషంగా అలరించేలా సీక్వెల్ స్క్రిప్ట్‌పై చిత్రబృందం పని చేస్తోందని రాజ్‌కుమార్ తెలిపారు.



యాచ్‌లో యషికా
ఆనంద్ ఫోటోషూట్
అందరి మనసులను
గెలుచుకుంది

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Delhi Police Denies Permission For CJP Protest Against Gyanesh Kumar



Delhi Police has denied permission for a protest called by the Cockroach Janta Party and some student organisations against Chief Election Commissioner Gyanesh Kumar at Jantar Mantar on October 10, a senior police officer said on Friday.Police cited late submission of application and rule violations during a previous demonstration as reasons for denying the permission. Police received the application seeking permission for the protest on October 7, just three days before the protest. However, according to rules, such applications have to be submitted at least 10 days in advance, said Joint Commissioner of Police, New Delhi range, Nupur Prasad. Section 163 (prohibitory orders) of the Bharatiya Nagarik Suraksha Sanhita (BNSS), which empowers authorities to issue orders to prevent potential disturbances, has been imposed in New Delhi district, she said.

## BJP's Devasish Sharma Leads Ajmal By 1.10 Lakh Votes In Nagaon Bypoll



BJP candidate Devasish Sharma achieved an unassailable lead of 1,10,629 votes over his nearest rival, AIUDF chief Badruddin Ajmal, as counting of votes polled in the by-election to the Nagaon Lok Sabha seat in Assam was underway on Friday, according to the Election Commission.Sharma, a former IAS officer, polled 4,20,705 votes, while Ajmal secured 3,10,076 votes and Congress nominee Sibamoni Bora was a distant third with 75,908, the EC said on its website.

The BJP candidate has established considerable leads in the four assembly segments of Morigaon, Raha, Jagiroad and Nagaon-Batadrava, while Ajmal was ahead in Muslim-majority segments of Dhing, Samaguri, Laharighat and Rupahihat. Counting of votes began at 8 am on Friday amid tight security, officials said. The process started with postal ballots, followed by votes recorded in EVMs. Counting is being held at two centres -- Dawson Higher Secondary School and Nagaon Government Boys' School in Nagaon -- with 14 tables at each centre. The parliamentary constituency has eight assembly segments spread over the two districts of Nagaon and Morigaon.

Tight security arrangements have been made at both the centres, and all candidates and political parties have been directed to seek permission from the district administration before taking out any procession. The main contest is between Sharma, Bora and Ajmal. A total of 15 candidates are in the fray in the bypoll. A voter turnout of 76.19 per cent was recorded in the October 6 by-election. The bypoll was necessitated after Congress MP Pradyut Bordoloi resigned and successfully contested the assembly elections from Dispur on a BJP ticket earlier this year. The result, however, will not impact the balance of power in Parliament. The Nagaon constituency has 19.05 lakh electors, including 9.43 lakh women and 50 third-gender voters, who were eligible to cast their votes across 2,312 polling stations.

## TVK Heads For Wins In TN Bypolls, AINRC Retains Puducherry Seat

Tamil Nadu's ruling on Friday TVK appeared all set to win the bypolls to Madurantakam and Dharapuram Assembly constituencies as the margin between the Chief Minister C Joseph Vijay-led party and its nearest rival DMK continued to widen counting of votes progressed towards completion.While the fortunes of TVK nominee in Dharapuram P Sathyabama initially witnessed a see-saw battle with the AIADMK surging to the first place following a number of rounds, subsequently she established a clear lead and towards the close of 20th round she was leading by 10,003 votes. In Madurantakam, TVK candidate Maragatham Kumaravel maintained a steady lead from the beginning and by 12th round it was well over 13,000 votes. DMK nominee I Paranthamen continued to be at the second spot and the AIADMK candidate S Kanitha Sampath third. As the initial trend favouring the TVK sustained, it appears that the Opposition allegations of horse-trading and betrayal has not cut ice with the voters. The CPI(M), which is supporting the government from outside had also made similar allegations. Also, the DMK's attempt to win polls despite being deserted by long time allies including the Congress and IUML may prove to be a non-starter. This is the first time the DMK was fighting elections without the support of any key party like the Congress. In neighbouring Puducherry, ruling AINRC emerged the winner in its first test of popularity after it assumed office months ago as its nominee Ashok Anand won the Thattanchavady bypoll by over 8,000 votes, defeating his nearest Congress rival E Vinayagam. DMK candidate K Sethu was pushed to the third spot.

## CM Satheesan Breaks Silence on Adoor Prakash's Criticism, Says All Decisions Adhere to Party Policies



Thiruvananthapuram: In his first comments on allegations that he kept the convenor of the ruling coalition out of the loop, Keralam Chief Minister V D Satheesan on Friday said that he has taken every decision with the knowledge and consensus of top leaders of the Congress party who make up virtually his entire Cabinet. In an exclusive interview with PTI Videos, Satheesan referred to UDF convenor Adoor Prakash's criticism that he was not informed when two Cabinet ranking posts were given to the coalition partner IUML and Forward Bloc. Prakash has also spoken out against Satheesan's style of functioning.

Without naming Prakash, Satheesan said, "the problem is somebody is saying that I'm not discussing with anybody." However, he pointed out in the interview that the Cabinet includes the Kerala Pradesh Congress Committee president Sunny Joseph, two former KPCC presidents, a Congress working committee member, two Congress PCC working presidents, youth Congress state president and two women leaders, which he said represents almost the entire cross-section of the leaders from various sectors. This means that "we are discussing everything with party leaders. For policy matters, I will discuss with party. For administrative matters there is no need to discuss with the party, right? Day today affairs there is no need to discuss with the party. For policy matter, the party will lead us. Party's policies we are implementing," he said in response to a question whether the political infighting in the Congress is the party's bane.

"The Congress is a different party. It is not like the BJP. I am the chief minister of the state, and anyone in the party can disagree with me. They can even criticise me, including youngsters who are coming up in the party. I am not above criticism. If they point out that I am wrong, I will listen to them. If I believe they are mistaken, I will try to convince them," he said. This is the first time, Satheesan has spoken out since Prakash raised a storm over the issue, even going to party's national president Mallikarjuna Kharge to complain.

Satheesan's remarks assume political significance as the Congress-led UDF government in Keralam is facing its first major internal rift barely four months into its tenure, with senior Congress leader and convener of the front Prakash recently openly questioning Satheesan's style of functioning. His recent complaint that key decisions are being taken without consultation, UDF meetings are not being held and that he himself is learning about important developments through the media points to a widening gap in coordination between the CM, the Congress organisation and coalition partners. Addressing a press conference at the KPCC headquarters here recently, Prakash had said the UDF had not met for quite some time and blamed Satheesan, who is also the front's chairman, for not taking the initiative to convene a meeting. Prakash had said that there have been no UDF meeting in the last few days, and as UDF chairman, it is the CM who has to take the initiative. Since he has not communicated anything, Prakash said, he has not been able to convene another UDF meeting.

## 15 Pune Students Travelling To Delhi For CJP Protest Stopped At Itarsi



Nearly 15 students travelling to New Delhi to participate in the CJP agitation on October 10 were allegedly forced to alight from a train at Itarsi junction in Madhya Pradesh's Narmadapuram district.A purported video of cops forcing the students to leave the train has gone viral on social media. The CJP has announced a protest at Jantar Mantar in the national capital on October 10 (Saturday), demanding the resignation of Chief Election Commissioner Gyanesh Kumar over alleged irregularities in the Special Intensive Revision (SIR) of electoral rolls. According to reports, nearly 15 students were travelling from Pune to Delhi on the Goa Express to join the CJP protest. However, when the train was at Itarsi Junction, they were allegedly made to vacate the train on Thursday night. Government Railway Police Inspector Sanjay Choukse from Itarsi on Friday said the students were "disembarked from the train and later released with respect", without elaborating on the reason behind the move. All of them are staying at a hotel in Itarsi of their own free will, he added.

## Indian Flydubai Pilot to Receive Israel's Heroism Award



Tel Aviv: Indian pilot Captain Smit Machchhar will receive Israel's Presidential Award for Civilian Heroism for his role in preventing an alleged hijacking attempt aboard a Flydubai flight, Israeli President Isaac Herzog announced. According to the Government Press Office of Israel, Herzog on Thursday announced while presenting the Presidential Medal for Civilian Heroism to six Israeli passengers who helped thwart the alleged attempt to crash Flydubai Flight FZ1073 last week.

Addressing the award recipients, Herzog said, "...the Israeli heroes whom we honour today, we send our heartfelt wishes for the full and speedy recovery of Captain Smith Machchhar of India. Captain Machchhar's sheer courage and bravery and sound professionalism helped avert this catastrophe. Once he regains strength, it will be my honour and privilege to award him, on behalf of the people of Israel, the State of Israel's Presidential Award for Civilian Heroism."

Herzog also presented the award to six Israeli civilians -- Tali Manes, Zvika Manes, Yaniv Hayoun, Dr Shota Musayev, Asaf Rajuan and Or Pardilov-- for their roles in preventing the alleged hijacking attempt, according to The Jerusalem Post and The Times of Israel. Captain Machchhar is currently recovering in a hospital in Abu Dhabi after sustaining severe injuries in the mid-air incident involving his co-pilot on September 30.

On Wednesday, Ministry of External Affairs (MEA) spokesperson Randhir Jaiswal said that the Indian pilot was responding well to treatment and making progress in his recovery. "Captain Machchhaar is in the hospital in Abu Dhabi," Jaiswal stated. "Our embassy in the UAE has been in regular touch with him, with his family, with local authorities, and with the hospital authorities. He's recuperating well. He's responding well. And his health is improving."

The Indian Embassy in the UAE had also shared an update on Tuesday, stating, "Health Update: Capt Smit continues to make steady progress and is regaining his health," adding that it "remains in close touch with his family, doctors & local authorities, extending all possible assistance." "We thank everyone for their prayers & wish him a speedy recovery," the Embassy added. This comes following the foiled mid-air hijacking and crash attempt aboard flydubai Flight FZ1073 on September 30, when Omani co-pilot Hamam al-Hammami attacked Indian Captain Smit Machchhar inside the cockpit. The Omani co-pilot attacked Captain Machchhar with an axe in an attempt to bring down the aircraft. Despite suffering severe injuries, Captain Machchhar managed to unlatch the cockpit door, allowing passengers and off-duty crew members to enter and restrain the attacker. The confrontation triggered a steep descent, with the aircraft dropping approximately 16,000 feet within two minutes before a hijacking distress signal was transmitted. The aircraft was subsequently diverted and made an emergency landing in Tabuk, Saudi Arabia, with all 180 occupants disembarking without injury.

## Delhi Police Cracks Down on SIR Protests, Files 25 FIRs Since October 2

New Delhi: The Delhi Police have registered 25 FIRs related to the SIR protests in the national capital since October 2, with Congress leaders Rahul Gandhi and Priyanka Gandhi Vadra among those named, sources said. The cases relate to alleged vandalism of public property, assaults and scuffles involving police personnel, obstruction of government work and violation of prohibitory orders imposed under Section 163 of the Bharatiya Nagarik Suraksha Sanhita (BNSS) in the New Delhi district. Police have taken action against protesters following repeated incidents of alleged lawlessness during the demonstrations, a police source said. The opposition MPs have held a series of protests in the national capital after a report by The Indian Express said Election Commissioners Sukhbir Singh Sandhu and Vivek Joshi objected to multiple decisions and orders related to the SIR of electoral rolls.



